www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 1 డిసెంబర్ 2025
5
వైఎస్ఆర్

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

ప్రజాశక్తి - కడప

దిత్వా తుపాన్ నేపథ్యంలో జిల్లాలో సోమవారం జిల్లా వ్యాప్తంగా అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరు కార్యాలయంలో నిర్వహించ వలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసాలకు ఓర్చి జిల్లా కేంద్రం నకు సమస్యల పరిష్కారానికి రావద్దని పేర్కొన్నారు. అర్జీదారులు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు.

'దిత్వా'.. గుబులు!

- కడప, అన్నమయ్య జిల్లాల్లో చిరుజల్లులు
- రాజంపేట, రైల్వేకోడూరు, బద్వేల్ డివిజన్లకు తుపాన్ హెచ్చరిక
- నేడు ఉమ్మడి జిల్లాలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు
- బుడ్డశనగ, వరి రైతుల్లో ఆందోళనలు
- చిట్వేల్‌లో అత్యధికంగా 41.2 మి.మీ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

దిత్వా తుపాన్ గుబులు రేపుతోంది. కడప, అన్నమయ్య జిల్లాల్లో శనివారం సాయంత్రం నుంచి ఆకాశం మేఘావృతమైంది. చల్లని గాలులు, చిరుజల్లులతో కూడిన వర్షం రైతులను భయాందోళనకు గురి చేస్తోంది. రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఉభయ జిల్లాల అధికార యంత్రాంగాలు అప్రమత్తమయ్యాయి. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో తీసుకోవాల్సిన నష్ట నివారణ చర్యలపై దృష్టి సారించాయి. ఇందులోభాగంగా వాతావరణశాఖ ఫోర్ క్యాస్ట్‌లో తీవ్ర హెచ్చరికల నేపథ్యంలో కడప ఉమ్మడిజిల్లా కలెక్టర్ సోమ వారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించారు. దీంతోపాటు జిల్లాలోని వాగులు, వరదల ప్రాంతాల్లో ఇరిగేషన్ ఇంజినీర్లను అప్రమత్తం చేశారు. జెసిబిల సహాయంతో కాల్వల్లోని అడ్డంకులను తొలగించే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఐఎండి ఫోర్‌క్యాస్ట్‌లో జిల్లాలోని రాజంపేట, రైల్వే కోడూరు, కడప జిల్లా బద్వేల్ డివిజన్ పరిధిలోని పోరుమామిళ్ల, కలసపాడు, గోపవరం, బి.కోడూరు మండలాల్లో తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్లు హెచ్చరిస్తోంది. ఇందుకు అనుగుణంగానే ఆదివారం సాయంత్రానికి చిట్వేలి మండలంలో 41.2 మి.మీ, కడప జిల్లా జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని రాజుపాలెం మండలంలో 5.6 మి.మీ మేర అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆదివారం రాత్రితీరం దాటితే తుపాన్ తీవ్రత గురించి తెలిసే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. ఇదిలాఉండగా మరో నాలుగు రోజులపాటు దిత్వా తుపాన్ కొనసాగే అవకాశాలున్నాయనే హెచ్చరికల నేపథ్యం భయాందోళనకు గురి చేస్తోంది. దీంతో కడప, అన్నమయ్య జిల్లాలోని బుడ్డశనగ, వరి రైతుల్లో ఆందోళన నెలకొంది. అన్నమయ్య జిల్లాలో 3,500 ఎకరాల్లో వరి, కడప జిల్లాలో 10 వేల ఎకరాల్లో వరి పంట కోత దశలో ఉంది. కడప జిల్లాలో మరో రెండు, మూడు వేల ఎకరాల్లో వరి దిగుబడిని రహదారులపై ఆర బెడుతున్న సంగతి తెలిసిందే.దీంతోపాటు కడప జిల్లాలో 82 వేల ఎకరాల నుంచి లక్ష ఎకరాల వరకు బుడ్డశనగ పంటను సాగు చేసే రైతుల్లో ఆందోళన నెలకొంది. ఐఎండి హెచ్చరికల ప్రకారం రాబోయే నాలుగు రోజుల వరకు దిత్వా తుపాన్ ప్రభావం కొనసాగితే భూమిలోని బుడ్డశనగ విత్తనం దెబ్బతినే అవకాశం ఉందనే భయాందోళనకు గురవుతున్నారు.

రంగంలోకి ఎన్‌డిఆర్ఎఫ్ బృందం

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

ఎస్‌పి నచ్చికేత్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో దిత్వా తుపాన్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు రక్షణగా నిలిచినందుకు ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని చింతకొమ్మదిన్నె సిఐ బాల మద్దిలేటి తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండ దిత్వా తుపాన్‌గా మారి వర్షాలు కురుసే ప్రభావం ఉన్నందున వరదలు సంభవించినప్పటికీ ఎటువంటి ప్రాణా నష్టాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్య చేపట్టామన్నారు. అందులో భాగంగా చింతకొమ్మదిన్నె మండల పరిధిలో బుగ్గ వంక డ్యాం ఉన్నందున బృందం తో కలిసి బుగ్గ వంక పరిసర ప్రాంతాలను పరిశీలించామని చెప్పారు. వరదలు సంభవించే ప్రమాదమున్నప్పుడు వారికి తాము ఉన్నమంటూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. విజయవాడ నుంచి ఎన్‌డిఆర్ఎఫ్ టెన్త్ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ మితిలేష్ యాదవ్ ఆధ్వర్యంలో 30 మంది బృందం మండలంలో సిద్ధంగా ఉందన్నారు. షెల్టర్ జోన్‌గా సికేదిన్నె మండలంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. అందులో జె. కొత్తపల్లి జడ్‌పి హైస్కూల్, కృష్ణాపురంజడ్‌పి హైస్కూల్, ఊటుకూరు ఎంపిపి పాఠశాలల్లో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అక్కడ వైద్య బృందంతో పాటు ఆహార ఏర్పాట్లను కూడా సిద్ధంగా ఉంచామన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ బృందం మాట్లాడుతూ వరదలు సంభవిస్తే ప్రజలను రక్షించేందుకు బోర్డ్స్, కట్టర్స్, రోప్స్, వంటి సామగ్రితో టీం సిద్ధంగా ఉన్నామంటూ పేర్కొన్నారు. ఎక్కడైనా ప్రమాదం సంభవిస్తే కలెక్టర్ ఇచ్చిన టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందజేస్తే వెంటనే తమ బృందంతో అక్కడికి చేరుకొని వరదల్లో చిక్కుకున్న వారికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

ఎన్‌డిఆర్ఎఫ్ బృందంతో కలిసి మాట్లాడుతున్న సికె దిన్నె సిఐ బాలమద్దిలేటి

ముగిసిన కడప బాలోత్సవం

విజేతలకు బహుమతులు ప్రదానం

విజేతలతో బాలోత్సవం కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - కడప అర్బన్

వర్షం పడుతున్నప్పటికీ కార్యక్రమాన్ని రద్దు చేయకుండా ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాల సహకారంతో ఆ కళాశాల ప్రాంగణంలో రెండవ రోజు బాలోత్సవం 3.0 నిర్వహించారు. ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి పిల్లల పట్ల ఎంతో మక్కువతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి సహకరించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన టిడిపి నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ పిల్లలకు ఏ లోటు లేకుండా భోజనాలను ఏర్పాటు చేయడం, ఇంత వర్షంలోనూ వారికి ఏ లోటు లేకుండా చేయడం అభినందనీయమని చెప్పారు. విద్యార్థుల భావవికాసానికి కృషి చేస్తున్న కడప బాలోత్సవం నిర్వాహకులను అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో ఇటువంటి కార్యక్రమాలు ఎవరు ఇంతవరకు చేపట్టలేదని పేర్కొన్నారు. కడప బాలోత్సవం కమిటీ మాత్రమే మూడు సంవత్సరాలుగా వరుసగా నిర్వహిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు వివిధ రూపాలలో నిరంతరం చేయాలని కోరారు. తమ వంతు చేయూత ఉంటుందని చెప్పారు. విద్యార్థులందరికీ ఇది పోటీ కాదని పాల్గొనడమే ప్రధానమని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మస్థైర్యం ఏర్పడుతుందని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మయ్య, సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ నిత్యానంద రాజు అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వీరేంద్ర, వైవీయూ ఆర్ట్స్ విభాగం ప్రొఫెసర్ మృత్యుంజయ రావు, బుద్ధిష్ట్ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు పిళ్లా కుమారస్వామి రెడ్డి, బాలోత్సవ గౌరవాధ్యక్షులు నాగమణి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాహుల్, అధ్యక్షులు గోపాల్, సమతా కన్వీనర్ సునీత, యుటిఎఫ్ నాయకులు మహేష్, ప్రత్యేక అతిథులుగా విచ్చేసి విద్యార్థులందరికీ బహుమతుల ప్రదానం చేశారు. మొదటి రోజు కడప బాలోత్సవం కార్యక్రమంలో వివిధ రకాల పోటీలు నిర్వహించబడినాయి. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వారందరికీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి చేతులమీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇటువంటి పోటీలు కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో చదువు పట్ల మంచి అభివృద్ధి ఏర్పడుతుందన్నారు. వారిలో ఉత్సాహం నింపి దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని పేర్కొన్నారు.

నాటక ప్రదర్శనలో విద్యార్థులు

సామాజిక సమస్యలకు అక్షరబద్ధం 'రాచపూటి'

ప్రజాశక్తి - కడప అర్బన్ : సామాజిక సమస్యల్ని, అందుకు తగిన పరిష్కార మార్గాల్ని అక్షరబద్ధం చేస్తున్న రచయిత రాచపూటి రమేశ్ అని నిఘా విభాగం సహాయ అధికారి డాక్టర్ సింగమాల చంద్రయ్య అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సిపిబ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' 149వ సదస్సులో భాగంగా 'రాచపూటి రమేశ్ సాహిత్యం - సామాజికత' అనే అంశంపై ప్రసంగ కార్యక్రమం ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సింగమాల చంద్రయ్య మాట్లాడుతూ రాచపూటి రమేష్ గొప్ప విద్వాంసుల కుటుంబంలో తిరుపతిలో పుట్టారన్నారు. తండ్రి సుబ్బారావు న్యాయవాదని, తల్లి పద్మావతమ్మ ఆరోజుల్లోనే ఎం.ఎ చదువుకున్న ఉన్నతవిద్యావంతురాలని చెప్పారు జౌళిశాఖలో ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన తన వృత్తిలో భాగంగా చూస్తున్న సమకాలీన సమస్యలపై ఎప్పటికప్పుడు తన రచనల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారన్నారు. ఆయన అనేక కథలు, నవలలు రాశారన్నారు. ముందుగా వక్త డాక్టర్ సింగమాల చంద్రయ్యను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది కలసి శాలువతో సత్కరించారు.

రేపటి నుంచి వార్షికోత్సవ తిరుణాల

ప్రజాశక్తి-కలసపాడు : కలసపాడులోని సగిలేరు ఒడ్డున నిర్మించిన పరిపేతురు పరి పౌలు ఆలయం 138వ వార్షికోత్సవం ఈనెల 2 3 తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చర్చి కమిటీ సభ్యులు తెలిపారు మతసామరస్యానికి, ఆధ్యాత్మికకు ప్రతి రూపంగా నిలిచి ఎంతో పురాతనమైన ఈ చర్చి ఇప్పటికీ చెక్కుచెదరకుండా అందంగా కన్పిస్తుందని వారు పేర్కొన్నారు. కలసపాడు చుట్టుపక్కల ప్రార్థనలు చేసుకునేందుకు సరైన ఆలయం లేకపోవడంతో 1884లో ఇంగ్లాండ్ దేశానికి చెందిన రెవరెండ్ ఆర్థర్ ఇన్ మన్ ఆధ్వర్యంలో నిర్మాణం ప్రారంభించి 1887 డిసెంబర్ మూడు నాటికి పూర్తి చేశారని తెలిపారు. ప్రతి ఏడాది డిసెంబర్ 2 3 తేదీల్లో ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించనున్నామని చెప్పారు



రైతులు దశలవారీ పోరాటాలకు సిద్ధం కండి

ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కాశినాయన

పోరుమామిళ్ల చెరువు నీటి కారణంగా ముంపునకు గురవుతున్న పది గ్రామాలకు పరిహారం ఇవ్వకపోతే ఆందోళన తప్పదని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పోరుమామిళ్ల మండలం టేకూరుపేట ఆంజనేయ స్వామి గుడి వద్ద పోరుమామిళ్ల చెరువు కింద ఉండే చెర్లోపల్లి రెవెన్యూ గ్రామాల రైతు బాధితుల సదస్సు ఎన్. బైవర ప్రసాద్, కల్లూరి రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పోరుమామిళ్ల చెరువు నీటి కారణంగా ముంపుకు గురి అవుతున్న 10 గ్రామాలకు సంబంధించిన 1239 ఎకరాల పంట పొలాలను కృష్ణా జలాల ముంపు నుంచి కాపాడలన్నారు. అలా సాధ్యం కాని పక్షంలో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల చెరువు కింద పోరుమామిళ్ల మండలంలోని టేకూరు, టెకూరుపేట, తిరంగలాపురం, సూరుసిద్దిపల్లె, దాసరి పల్లె తిమ్మారెడ్డి పల్లె, కవల కుంట్ల, తోకల పల్లె, కొర్రపాటి పల్లె తదితర గ్రామాలకు సంబంధించిన సుమారు 1239 ఎకరాల వ్యవసాయ పంట భూములు బ్రహ్మ సాగర్ జలాశయం నుంచి వచ్చిన నీటితో అక్టోబర్ చివరలో మునిగిపోయాయని పేర్కొన్నారు. ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి వేల రూపాయలు ఖర్చు పెట్టి రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న, సొద్ద, చిక్కుడు, కాకర, బీర, చౌల కాయలు వంటి పంటలు పూర్తిగా పూర్తిగా నాశనమయ్యాయని పేర్కొన్నారు. ఒక్కొక్క రైతు ఎకరానికి సగటున రూ. 30 వేల నుండి రూ. 40 వేలు ఈ పంటలపై పెట్టుబడిగా పెట్టారని, చివరకు వారికి ఒక్కరూపాయి కూడా దక్కలేదని వాపోయారు. బద్వేల్ చెరువు, దిగువన ఉన్న ఇతర చెరువులకు నీళు ఇచ్చేందుకు తెలుగు గంగ అధికారులు పోరుమామిళ్ల చెరువును సామర్థ్యానికి మించి నీరు నిల్వ చేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు . ఈ ఏడాది బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీటిని విలువ చేశామని తెలుగు గంగా అధికారులు ప్రకటించారు. ఆ మేరకు సాగు విస్తీర్ణం పెరిగిందని, బ్రహ్మసాగర్ రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని రైతులకు వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందిస్తున్నామని ప్రకటించారని చెప్పారు. నిర్ధారించిన ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడం అభినందనీయమని, సామర్థ్యానికి మించి పోరుమామిళ్ల చెరువులో నీరు నిలువ చేయడం వల్ల 1239 ఎకరాల భూములు నీట మునిగిపోయి వందలాది మంది చిన్న, సన్నకారు రైతులు పంటలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేయడంలో కూడా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామానికి ఐదారుగురు రైతులు మాత్రమే నష్టపోయారని జాబితా రూపొందించడం సరైంది కాదని ఆయన తెలిపారు. బాధిత రైతులకు ఎకరాలకు రూ. 15 లక్షలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం చెర్లోపల్లె రెవెన్యూ మునక ప్రాంత పోరాట రైతాంగ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా భైరవ ప్రసాద్ ఎన్నుకున్నారు. వీరితోపాటు గ్రామానికి ఇద్దరు చొప్పున 30 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, వీరభద్రుడు, వీరయ్య, రవి రాజు, బాల వీరయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, బొజ్జ వెంకటసుబ్బయ్య, చెన్నకేశవులు, పుల్లయ్య, మేకల పిచ్చయ్య, మేకల బాలయ్య, పెంచల్‌రెడ్డి, రామలక్ష్మిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పోవల్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

-యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయులు గత ప్రభుత్వం పైన చేసిన పోరాటాల ఫలితంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దోహద పడిందని, అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరిస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం కడపలోని యుటిఎఫ్ భవన్‌లో ఆ సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చారని, ఆ హామీలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే, ఉద్యోగుల సహకారంతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను ఆరు మాసాలలోగా చెల్లిస్తామని మాట ఇచ్చిన కూటమి పెద్దలు అధికారం చేపట్టి 16 మాసాలు గడుస్తున్నా హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సిని 2023, జులై నుంచి అమలు చేయాల్సినప్పటికీ, గడువు పూర్తయి రెండేళ్లు దాటినా ఆ ఊసే లేదన్నారు. ఏడాదిన్నర కాలంలో కేవలం రూ. 7500 కోట్ల బకాయిలను మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించారని పేర్కొన్నారు. ఇంకా దాదాపు రూ.25 వేల కోట్ల పైబడి ఉద్యోగులకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిలు అడిగినా, పిఆర్‌సి అడిగినా ఖజానా ఖాళీగా ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం బీద అరుపులు అరుస్తుందని ఎద్దేవా చేశారు .ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులకు నోచుకోవడం లేదన్నారు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో పోరు బాట పట్టక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షులు వై.రవికుమార్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు చెరుకూరు శ్రీనివాసులు, సి.వి.రమణ, కుర్రా చెన్నయ్య, ఎస్.ఏజాస్ అహ్మద్, మురళీకృష్ణ, ఎ.శ్రీనివాసులు, ఈరి బాలజోజి, ప్రసన్న లక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ సిపిఎస్ కన్వీనర్ సుదర్శన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట : మండల పరిధిలో వాతావరణ మార్పులు, బలమైన గాలులు, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఎంపిడిఒ సుజాత ఆదివారం మండల పరిధిలోని నరసన్నగారిపల్లి, పెన్నాపేరూరు, గంగపేరూరు, చిన్న కొత్తపల్లి, రాచగుడిపల్లి గ్రామాలలో పర్యటించారు. ప్రజలతో తుపాను వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, బలహీన ఇళ్లు, వర్షపు నీరు నిలిచే చోట్లను గుర్తించి, అవసరమైన చోట ముందస్తుగా ఖాళీ చేయాలని, కొన్ని గృహాలను తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బంది ఆదేశించారు. అనంతరం చిన్న కొత్తపల్లి వద్దనున్న గంగలచెరువును పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో మండల అధికారులను సంప్రదించాలని చెప్పారు.

పశుసంరక్షణకు పెద్దపీట

- గోకులాలు, మినీగోకులాల నిర్మాణాలు వేగవంతం
- జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.ఎ.శ్రీనివాసులు వెల్లడి

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

పశుసంరక్షణకు పెద్దపీట వేస్తున్నాం. వ్యవసాయ అనుబంధ విభాగమైన పాడి పశువుల సంరక్షణ చేయడం ద్వారా అన్నదాతల కుటుంబాలు ఆర్థిక స్వయంపోషకత్వాన్ని సంతరించుకుంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రతి పాడిరైతూ తమ పశువులకు బూస్టర్ డోసు టీకాలను తప్పనిసరిగా వేయించాలి. దీంతో పాటు పశువుల సంరక్షణ నిమిత్తం షెల్టర్స్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీనికి అనుబంధంగా గోకులాలు, మినీ గోకులాల నిర్మాణ పనుల్ని వేగవంతం చేశామని పేర్కొంటున్న జిల్లా పశుసం వర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.ఎ శ్రీనివాసులుతో ముఖాముఖి..

ముఖా ముఖి..

జిల్లా పశుసంపద వివరాలు తెలపండి?

కడప జిల్లా వ్యాప్తంగా 44,600 ఆవులు, 3,99, 900 గేదెలు, 9,83, 600 గొర్రెలు, 3,63,000 మేకలు,10,95,000 కోళ్లున్నాయి. వ్యవసాయానికి అనుబంధ రంగాలుగా నిలుస్తూ అన్నదాతల ఆర్థిక స్వయం పోషకత్వానికి బాసటగా నిలుస్తున్నాయని చెప్పుకోవచ్చు.

పాడి పశువుల అభివృద్ధి స్కీముల పురోగతిని వివరించండి?

జిల్లాలో సెర్ఫ్ ఆధ్వర్యంలో గ్రామీణ పాడి రైతుల అభివృద్ధిపై దృష్టి సారించాం. ఇందులోభాగంగా గొర్రెలు, మేకల యూనిట్లు గ్రౌండింగ్ చేయడానికి ఇన్సూరెన్స్ కంపెనీ ఫైనలైజ్ కావాల్సి ఉంది. ఇన్సూరెన్స్ కంపెనీ ఫైనలైజ్ అనంతరం పాడి అభివృద్ధి ఊపందుకునే అవకాశం ఉంది.

పశుసంవర్ధకశాఖ తీరుతెన్నుల గురించి తెలపండి?

జిల్లావ్యాప్తంగా 78 గ్రామీణ పశువైద్యశాలలు, 79 మంది జిల్లా స్థాయి పశు వైద్యులు, 17 మంది ఎడిలు, పశుగణాభివృద్ధి సంస్థ, గొర్రెల విభాగం ఆధ్వర్యంలో పాడి పశువుల సంరక్షణపై సీరియస్‌గా దృష్టి సారించాం. సెక్స్‌సార్టెమ్ సెమిటిన్ ద్వారా పెయ్యదూడల ఉత్పాదనలో భాగంగా 11,000 ఎద సూదుల లక్ష్యానికి సంబంధిత ప్రణాళికల్ని రూపొంచి వీటి ద్వారా పాల దిగుబడిని పెంచడానికి కృషి చేస్తున్నాం.

కోళ్ల ఫారాలు పురోగతి ఎలా ఉంది?

జిల్లాకేంద్రానికి సమీపంలోని చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని ఊటుకూరులో కోళ్లఫారం ఉంది. పి4 మోడల్ కింద కోళ్ల ఫారం హ్యాచరీ పునరుద్ధరణకు సంబంధించి ఎంఒయు చేయడమైంది. పరికరాలను సైతం తీసుకోవడం జరిగింది. త్వరలో కోళ్లఫారాన్ని ప్రారంభించే అవకాశం ఉంది.

పశుదాణా వివరాలు తెలపండి?

2025-26 ఆర్థిక సంవత్సరానికి 430 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడమైంది. ప్రస్తుతం మరో 430 మెట్రిక్ టన్నులు పంపిణీ చేస్తున్నాం. 50 కిలోల ప్యాకెట్ 50 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్నాం.

లంపీ స్కిన్ వ్యాధి గురించి వివరించండి?

జిల్లాలో ఇప్పటివరకు లంపీ స్కిన్ వ్యాధి జాడ లేదు. ఇతర జిల్లాల నుంచి మార్కెటింగ్ చేసే ఆవులకు ఎల్ఎస్‌డి టీకాలు వేయడంపై ఆరా తీయాలి.

చక్రాయపేట సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలేమిటి?

చక్రాయపేటలో రాష్ట్రంలోనే అత్యధిక పాల దిగుబడి లభిస్తోంది. ఇక్కడి రెండు పశువైద్యశాలలో వైద్యుల కొరత ఉన్న మాట వాస్తవమే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో వేంపల్లి మండల పశువైద్యాధికారికి అదనపు బాధ్యతలు అప్పగించాం. పశుదాణా, పశువైద్యం, గొంతువాపు, గాలికుంటు వ్యాధి వంటి టీకాలు వేయడం ద్వారా సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

గోకులాలు, మినీగోకులాల పురోగతి ఎలా ఉంది?

జిల్లాలోని 224 ఆర్ఎస్‌కెల పరిధిలోని 945 గోకులాలకు పాలనా మోదం లభించే అవకాశం ఉంది. ఇందులో 106 షెడ్లు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. గొర్రెలు, మేకలకు సంబంధించి 76, గోకులాలకు పాలనా మోదం లభించింది. వీటితోపాటు మరో 108 మినీ గోకులాల నిర్మాణా లను పూర్తి చేయడమైంది.

టెక్నీషియన్స్ సంక్షేమమే అసోసియేషన్ లక్ష్యం

- రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్

ప్రజాశక్తి - కడప

ప్రథమ వార్షికోత్సవంలో అసోసియేషన్ ప్రతినిధులు

మొబైల్ షాప్స్ అండ్ టెక్నీషియన్స్ సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ పని చేస్తుందని అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ అన్నారు. కడప మొబైల్స్, టెక్నీషియన్స్ అసోసియేషన్ ప్రమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం కడప నగరంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సైబర్ క్రైమ్ సిఐ మధు మల్లేశ్వరరెడ్డి, మొబైల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ హాజరయ్యారు. కడప మొబైల్స్ అసోసియేషన్ సంబంధించి ఐడి కార్డులను గౌరవ అతిథులు చేతుల మీదుగా సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సిఐ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై మొబైల్ టెక్నీషియన్లకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించడంపై కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్‌కు సంబంధించిన దుకాణానికి కానీ, టెక్నీషియన్‌కు కానీ సమస్యలు వచ్చినప్పుడు అసోసియేషన్ తప్పకుండా వారి పక్కన నిలబడుతుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మొబైల్ షాప్ ఓనర్లకి ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా, వారి సమస్యలను పరిష్కరించడానికి అసోసియేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఫయాజ్ అహ్మద్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జమీల్, ఉపాధ్యక్షుడు రహమాన్, జనరల్ సెక్రటరీ చెప్పలి పుల్లయ్య, కోశాధికారి వాహబ్, సెక్రటరీ షఫీ ఉల్లా, సభ్యులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ సిఎండి

ప్రజాశక్తి - కడప : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 897771 6661కు ఫోన్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

ఎపి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా భూమిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి- కడప : ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా భూమిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డిని విజయవాడలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర మహాసభతో పాటు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉమ్మడి కడప జిల్లా నుంచి కె టివి ఎడిటర్‌గా ఉన్న భూమిరెడ్డి శ్రీనాథ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్‌ను బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు.

విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహిస్తున్న టెక్నీషియన్

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - లింగాల

విద్యార్థి దశ నుంచే పౌష్టికాహారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉంటారని స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు సూచించారు. మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న అంబేద్కర్ బాలికల పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వంద మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ప్రతి మనిషి రక్తగ్రూప్ నిర్ధారణ తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. జంక్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి పధానోపాధ్యాయురాలు శివకేశమ్మ, టెక్నీషియన్ నాగేష్, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

దుకాణాల వద్ద కాపలా ఉన్న పంచాయతీ సిబ్బంది, ఆప్ నాయకుడు

మాంసం దుకాణాలపై నిఘా

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న మాంసం దుకాణాల వద్ద పంచాయతీ సిబ్బందితో కలిసి ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు నిఘా పెట్టారు. వ్యాపారులు కల్తీ మాంసం విక్రయాలు చేస్తుండడంతో ఇటీవల మాంసం దుకాణాలపై పంచాయతీ అధికారులు దాడులు చేశారు. కల్తీ మాంసాన్ని కాల్చేశారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పంచాయతీ పారిశుధ్య మేస్త్రీలు మల్లికార్జున, అల్లాని, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహమతుల్లా తెల్లవారుజామున 4 గంటల నుండి 9 గంటల వరకు కటిక దుకాణాల వద్ద కాపలా కాశారు. పంచాయతీ సిబ్బంది కాపలా ఉండడంతో కల్తీలేని మాంసం విక్రయించారు. మాంసం ప్రియులు పంచాయతీ సిబ్బందికి, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతివారం పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహించి కల్తీ లేని మాంసం అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి సూచించారు. స్థానిక గాంధీ రోడ్డులో నివాసం ఉన్న టిడిపి సీనియర్ మైనార్టీ నాయకుడు పూల అల్లాబక్షును ఆదివారం ఆయన పరామర్శించారు. అల్లాబక్షు ఇటీవల మోకాలకు అపరేషన్ చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న బిటెక్ రవి ఆయన నివాసానికెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు తీసుకొని త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలపై చర్యలేవీ? :డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

స్థానికంగా ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో నిబంధనలకు వ్యతిరేకండా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోలేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓ వైపు ప్రభుత్వం లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని, అలాంటి పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తీసు కుంటామని చెబుతోందన్నారు. అవేవీ తమకు వర్తించవు అన్నట్లు జమ్మల మడుగులో ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వ హిస్తున్నారని ఆరోపించారు. తమ హాస్పిటల్‌లో మాత్రమే కాన్పులు చేయిం చుకోవాలని నిబంధనలు పెడుతున్నారన్నారు. అబార్షన్‌లు కూడా చట్ట విరు ద్ధంగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీనిపై సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు సుబహన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీరణాల శివకుమార్

మహాకవి సమ్మేళనంలో 'జింకా'కు సన్మానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అనంతపురం జిల్లా పరిషత్ హాల్‌లో ఆదివారం జరిగిన రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో మహాకవి సమ్మేళనంలో ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ రచయిత జింకా సుబ్రహ్మణ్యం సన్మానం పొందారు. రాయలసీమ ప్రసిద్ధ ప్రదేశాల్లో 150 మంది కవులు పాల్గొని కవితా గానం చేసినట్లు జింకా స్థానిక విలేకరులకు ఫోన్ ద్వారా తెలిపారు. డల్లాస్ ఏరియా రాయలసీమ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కవి సమ్మేళనానికి అప్పిరెడ్డి పద్మనాభరెడ్డి అధ్యక్షత వహించి కవులను శాలువా, మెమెంటోతో సత్కరించారు. సమావేశానికి ముందు ప్రముఖ కవులు డాక్టర్ శాంతి నారాయణ, బండి నారాయణస్వామి, ఏలూరు వెంకన్న ప్రసంగించారు. కార్యక్రమంలో రాయలసీమ నలుమూలల నుంచి వచ్చిన కవులతో విజయవంతంగా ముగిసినట్లు జింకా తెలిపారు.

జింకా సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న ప్రముఖులు

క్రైం కార్నర్

16 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - లింగాల

అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వ్యక్తి నుంచి 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని గుణకణపల్లె గ్రామంలో బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బెల్ట్ షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ముసురుతో వరి రైతులు విలవిల

జడ్డిగారికొట్టాల వద్ద నేలకొరిగిన వరి పంట

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగు చేపట్టి ప్రస్తుతం నూర్పిడికి సిద్ధంగా ఉన్న రైతులు దిత్వా తుఫాన్ తాకిడికి విలవిలలాడిపోతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అంది వచ్చిన సమయంలో తుపాను రావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది వరి పంట నూర్పిడి ప్రారంభించిన తర్వాత వరుస తుపానులు వస్తుండడంతో రైతులు విలవిల్లాడిపోతున్నారు. మెంథా తుఫాన్ తాకిడికి అల్లాడిన వరి రైతులు ప్రస్తుతం దిత్వా తుపానుతో ఇబ్బందులు పడుతున్నారు. కళ్ల ఎదుటే వరి పంట నేల కొరుగుతుంటే కొందరు రైతులు వాటిని వర్షంలోనే తడుస్తూ నిలబెట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి కొంతమంది రైతులు నూర్పిడి చేపట్టి ధాన్యం తడవకుండా టార్పలిన్ పట్టలను కప్పుకుంటూ, వర్షం ఆగినప్పుడు వాటిని మళ్లీ ఆరబెట్టుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో కుందూ, పెన్నా, కేసీ కాలువ ఆధారంగా 15వేల ఎకరాలకు పైగా వరి పంటను రైతులు సాగు చేపట్టారు. ఇప్పటికే 2వేల ఎకరాలలో పంట నూర్పిడి పూర్తయింది. మిగిలిన పంట అంతా నూర్పిడి దశలో ఉంది. రెండు రోజులుగా తుపాను ప్రభావంతో వర్షం పడుతుండడం వల్ల పంట బాగా తడిసి నేలకొరుగుతోంది. అల్లాడుపల్లె వద్ద, పిహెచ్ సీ వద్ద, రోడ్లపై ఖాళీ ప్రదేశాలలో వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ రైతులు అవస్థలు పడుతున్నారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. మైదుకూరు మండల పరిధిలో ప్రధాన రహదారులు వెంబడి వరి ధాన్యాన్ని కుప్పలుగా పోసి ప్లాస్టిక్ పట్టలు కప్పి ఉంచారు. అవకాశం ఉన్న రైతులు గోనె సంచులకు నింపి లారీలలో ధాన్యాన్ని తరలిస్తున్నారు. ఒకటి రెండు రోజుల పాటు వర్షం కొనసాగితే మైదుకూరు నియోజకవర్గంలో సుమారు 40 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిని రైతుల తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. తుపాను నేపథ్యంలో కోతకు వచ్చిన వరి పంటను కాపాడుకోవడానికి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వరి వెన్ను మీద ఒక లీటర్ నీటికి 50 గ్రాములు ఉప్పును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఒక లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపిన ద్రావణంలో కంకులను ముంచి ఆరబెట్టి చిన్న కుప్పలుగా వేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. ఇలా చేస్తే 10 నుండి 15 రోజుల వరకు ధాన్యం రంగు మారదని సూచిస్తున్నారు.

మైదుకూరు వద్ద కుప్పలుగా పోసిన వరి ధాన్యం

పార్టీ కోసం పని చేసేవారికి సముచిత స్థానం

వేంపల్లెలో టిడిపికి పూర్వ వైభవం : బీటెక్ రవి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపిలోకి వలసలు రావడం చూస్తుంటే వేంపల్లెలో టిడిపికి పూర్వ వైభవం రాబోతోందని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాయచోటి-పులివెందుల బైపాస్ రోడ్డులో వేంపల్లెకు చెందిన మైనార్టీ నేత మొండోడు ఫకృద్దీన్ కుమారుడైన గౌస్, బాబా, అబ్దుల్ వాహీద్, సుబహన్, హబిబ్ ఆధ్వర్యంలో పక్కీర్‌పల్లె, మదీనాపురం, బిడ్డాల మిట్ట ప్రాంతాల్లో ఉన్న ముస్లింలు దాదాపు 500 టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారందరికి టిడిపి కండువాలను వేసి బిటెక్ రవి వారిని ఆహ్వానించారు. భారీగా మహిళలు బిటెక్ రవిని కలిసేందుకు ఎగబడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బిటెక్ రవి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పదవులు వస్తాయన్నారు. మైనార్టీలకు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రముఖ స్థానం కల్పిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని జడ్పీటీసీ, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్, వార్డు మెంబర్లన్నీ టిడిపి ఖాతాలో వేసుకోనున్నట్లు తెలిపారు. ఈనెల మూడవ వారంలో సిఎం చంద్రబాబు పులివెందులకు వస్తారని, ఆయన చేతుల మీదుగా నియోజకవర్గంలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పార్థసారథిరెడ్డి, హైలెవల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి శ్రీదేవి, హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, మార్కెట్ యార్డ్ గోగుల మల్లికార్జున, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, పుష్పనాథ్‌రెడ్డి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణవలి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు యాసిన్, భారీ సంఖ్యలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

గౌస్ బాబాకు పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న బీటెక్ రవి

'బలమైన సైన్యాన్ని నియమించాలి'

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు నియోజకవర్గంలో గ్రామ, మున్సిపల్ వార్డుస్థాయి నుంచి బలమైన కార్యకర్తలతో వైసిపి సైన్యాన్ని నియమించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక సాయి శివాని కల్యాణమండపంలో ఆదివారం జమ్మలమడుగు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ, మున్సిపల్ వార్డు కమిటీల నియామక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పి.రవీం ద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ 2029లో అధికారంలోకి వస్తే 30, 40 ఏళ్లపాటు అధికారంలో ఉండేందుకు ప్రస్తుతం మనం ఏర్పాటు చేసే కమిటీలు దోహద పడాలన్నారు. వైసిపిపై అభిమానం, 2009 నుంచి జగనన్నతో నడిచిన వ్యక్తులతో కమిటీలు వేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టిడిపి వాసన కలిగిన వ్యక్తులను కమిటీల్లో నియమించుకోరాదని సూచించారు. వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిపై పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. గెలిస్తే లోకల్లో ఉండడం, ఓడిపోతే నియోజకవర్గాన్ని వదిలి పారిపోవడం వైసిపి ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు ఉండదన్నారు. పి.రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్తగా తనను ఎంపిక చేయడంలో సహకరించిన వైఎస్ జగన్‌కు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి, కార్యకర్తలకు, జిల్లా ముఖ్య నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదినారాయణ రెడ్డి నైతిక విలువలను మరిచి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆది అంటే అబద్ధం అని తెలిపారు. మైలవరం జడ్పిటిసి మహేశ్వరి, ఎమ్మెల్సీ తనయుడు పొన్నపురెడ్డి వెంకటశివారెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు వల్లంబాయి హృషి కేశవరెడ్డి, చిన్న కొమెర్ల మోహన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, టూరిజం మాజీ డైరెక్టర్ లోగిడి జయన్న, బొమేపల్లి అమర్నాథ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పొన్నతోట సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ మండల వ్యవసాయ కమిటీ అధ్యక్షులు వెంకటేశు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శులు గజ్జల లక్ష్మయ్య, కన్నెలూరు గురుమూర్తి యాదవ్, మలికిరెడ్డి హనుమంతు రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వరుస తుపాన్‌లతో శనగ రైతుల్లో గుబులు

38 వేల ఎకరాల్లో పంట నష్టం..దిగుబడి పూర్తిస్థాయిలో తగ్గుతుందని రైతుల ఆవేదన

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వరుస తుపాన్ హెచ్చరికలు రైతుల్లో గుబులు రేపుతున్నాయి. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపాన్‌గా బల పడడంతో మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మొన్న మొంథా తుపానుతో ఉల్లి, అరటి, మొక్కజొన్న పంటలు రైతన్నలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. దిత్వా తుపాను ప్రభావం వల్ల విస్తారంగా వర్షాలు కురుస్తాయని సూచనలు ఉండడంతో రబీలో సాగు చేసిన బుడ్డ శనగకు పూత, పులుసు పోయి దిగుబడి పూర్తిస్థాయిలో తగ్గుతుందని రైతుల్లో అలజడి మొదలైంది. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో తెగుళ్ల బారిన పడి కొంతమేర పంట ఎర్రగా మారుతుంది. ప్రస్తుతం తుపాను తాకిడికి పూత రాలిపోవడం మరో పెద్ద దెబ్బని రైతులు చెబుతున్నారు. పులివెందుల నియోజకవర్గంలో దాదాపు 38 వేల ఎకరాల్లో బుడ్డశనగ సాగు చేశారు. అత్యధికంగా సింహాద్రిపురం మండలంలో సుమారు 15 వేల ఎకరాల్లో, లింగాలలో 9 వేల ఎకరాల్లో, తొండూరులో 5 వేల ఎకరాల్లో, పులివెందులలో 2 వేల ఎకరాల్లో, వేముల మండలంలో 3 వేల ఎకరాల్లో, వేంపల్లి మండలంలో 3 ఎకరాల్లో బుడ్డశనగ సాగులో ఉంది. సాగు చేసిన పంట దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనగ పంటలో పూత, పిందె రెండూ లేకపోవడంతో రైతులు దిగాలు పడుతున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి పంట సాగు చేశామని వాపోతున్నారు. పంట చేతికొచ్చే సమయంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారు. అప్పులు చేసి పంట సాగు చేస్తే కనీసం పెట్టుబడులైనా వస్తాయా లేదా అనే ఆందోళనలో రైతులున్నారు.

ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక స్థానం

లక్ష్మీదేవి దంపతులను సన్మానిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని మైదుకూరు తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు తెలిపారు. ఆది వారం డిసిఎల్ కల్యాణ మండపంలో మల్లేపల్లె జడ్‌పి హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు పి.లక్ష్మీదేవి ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. అందులో మహిళలు అటు కుటుంబాన్ని, ఇటు విద్యార్థులను సమన్వయం చేసుకుంటూ ఉద్యోగ విరమణ వరకు రావడం గొప్ప విషయమన్నారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ యూనియన్ సంఘ నాయకులు లక్ష్మీదేవి సేవలను కొనియాడారు. లక్ష్మీదేవి, నాగేంద్రబాబు దంపతులను సన్మానించారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మల్లేష్, మైదుకూరు, బి.మఠం ఎంఈఓలు పద్మలత, పుల్లయ్య, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, ఎస్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య, హెచ్‌ఎంలు శ్రీనివాసులు, గురువయ్య పాల్గొన్నారు.

స్వీట్లు పంపిణీ చేస్తున్న ఎంహెచ్ పిఎస్ కమిటీ సభ్యులు

మదరసా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

కూటమి ప్రభుత్వం ఫారూఖ్ షుబ్లీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా ఎంపిక కావడం పట్ల మదరసా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఎంహెచ్ పిఎస్ నాయకులు ఆదివారం వేంపల్లెలోని బిలాల్ మసీదులోని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షుబ్లీకి ఉర్దూ అకాడమీ ఛైర్మన్ పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో ముస్లింలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి రాజీకీయంలో రాణించేందుకు స్థానం కల్పించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి లోకేష్ బాబుకు, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఫారూఖ్ షుబ్లీకి శుభాకాంక్షలు తెలిపారు. ఉర్దూ అకాడమీ ద్వారా ముస్లిం మైనార్టీలకు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం లభించిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ కమిటీ సభ్యులు దర్బార్‌వలి, మహమ్మద్ గౌస్, హుసేన్, అమీరుద్దీన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

అంధకారంలో చెన్నారెడ్డిపల్లె రహదారి

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ చెన్నారెడ్డిపల్లెకు వెళ్లే దారిలో విద్యుత్ దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముద్దనూరు నుంచి బాలికల ఉన్నత పాఠశాల మీదుగా యానాది కాలనీ, చెన్నారెడ్డిపల్లెకు కాలనీ వాసులు, గ్రామ ప్రజలు కాలి బాటన, ద్విచక్ర వాహనాల్లో నిత్యం తిరుగుతుంటారు. విద్యుత్ దీపాలు లేక రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు, కాలనీ వాసులు తెలిపారు. భయాందోళనకు గురవుతున్నామన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఈ మార్గంలో దాదాపు రెండు నెలల క్రితం కొత్తగా స్తం భాలు ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో ఇప్పటికీ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయకపోవడం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. ఈ దారిలో ప్రాథమిక, బాలికల ఉన్నత, ఓ ప్రయివేటు పాఠ శాలలున్నాయి. ఇక్కడి నుంచి దారి పూర్తి అంధకారంగా ఉండడంతో ప్రజలు, కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే ఈ దారిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి వెలుగులు నింపాలని వాహనదారులు, కాలనీ వాసులు, గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుద్దీపాల్లేని స్తంభాలు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, నాయకులు

ప్రతిభ నమూనా పరీక్షలు నైపుణ్యాలకు కొలమానాలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రతిభ నమూనా పరీక్షలు విద్యార్థుల నైపుణ్యాలకు కొలమానాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని అహోబిలపురం ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ నమూనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో ఎంతో ప్రతిభా పాటవాలు గల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని, విద్యార్థుల ప్రతిభకు సాన పెట్టి, సుశిక్షితులైన ఉపాధ్యాయులు సరైన రీతిలో తర్ఫీదునిస్తే, కడప జిల్లాకు చెందిన శ్రీచరణి వంటి అత్యున్నత ప్రతిభావంతులు, అసాధారణ దీక్షాదక్షులు వెలుగులోకి వస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి రూ.15వేలు, లింగాల ఎంఇఒ చందా విశ్వనాథరెడ్డి రూ.2,500, వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సింగారెడ్డి అమర్నాథ్‌రెడ్డి రూ.2,500 ప్రతిభా నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారు. జాతీయ ఉపకార వేతన ప్రతిభా నమూనా పరీక్షకు నియోజకవర్గంలోని వివిధ హైస్కూళ్లల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న 564 మంది విద్యార్థులు హాజరయ్యారు. సీనియర్ ఉపాధ్యాయుడు గుజ్జుల కృష్ణారెడ్డి నేతృత్వంలో సాంకేతిక నిపుణుల బృందం మూల్యాంకనం నిర్వహించి విజేతలను ప్రకటించారు. పులివెందుల గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని ఎస్.హిమశ్రీ మొదటి బహుమతి రూ.5వేలు, చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె హైస్కూల్ విద్యార్థులు జి.వరుణ్ తేజ్, జి మైథిలి రెండవ, మూడవ స్థానాలు సాధించి రూ.3వేలు, రూ.2వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. మరో 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు కాన్సోలేషన్ బహుమతులు సాధించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు వెంకటనాథ్ రెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, నియోజకవర్గ పరిధిలోని ఎంఇఒలు చంద్రశేఖరరావు, రామానాయుడు, విశ్వనాథరెడ్డి, రామకృష్ణయ్య, రామచంద్రారెడ్డి, అహోబిలపురం హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు అమర్నాథరెడ్డి, సురేష్ రెడ్డి, రఘునాథరెడ్డి, జగన్, వెంకటరెడ్డి, చలమారెడ్డి, మదార్, సుభాష్ పాల్గొన్నారు.

ఎంపిజె ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఆదివారం జిన్నా రోడ్డులోని ఎంపిజె కార్యాలయంలో భారత రాజ్యాంగం పరిరక్షణ-మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు, సమానత్వం, స్వేచ్ఛ, స్వాతంత్రం గురించి వివరించారు. దోపిడీని నివారించే మత స్వాతంత్ర్యపు, రాజ్యాంగ పరిరక్షణ హక్కుల గురించి తెలిపారు. ప్రభుత్వాలు చట్టసభల్లో ఉండాల్సిన తీరు వివరించారు. జిల్లా అధ్యక్షులు జాకీర్ హుంబ్రి మాట్లాడుతూ రాష్ట్రపతి, గవర్నర్, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు రాజ్యాంగానికి లోబడి ఉండాలన్నారు. అనంతరం సభికులందరితో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిజె పట్టణ అధ్యక్షులు హుస్సేన్‌బాషా, ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కార్యదర్శి రఫీ, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు

మాట్లాడుతున్న సలీం